# ఓటోత్సాహం

## జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికలు

జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాల్లో ఉదయం ఏడు గంటల నుంచి పోలింగ్ ప్రారంభం కాగా, పలుచోట్ల రాత్రి వరకూ కొనసాగింది. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కేంద్రాల వద్ద బారులు తీరి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. అక్కడక్కడా ఈవీఎంల మొరాయింపువంటి చిన్న చిన్న ఘటనలు మినహా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా సాగింది. సాయంత్రం 5 గంటల వరకు మంథనిలో 74.12 శాతం, రామగుండంలో 67.21శాతం, పెద్దపల్లిలో 67.01శాతం పోలింగ్ నమోదైంది.

-పెద్దపల్లి, నవంబర్ 30(నమస్తే తెలంగాణ)








ధర్మారం: గోపాల్‌రావుపేటలో గ్రామంలో పోలింగ్ స్టేషన్‌లో ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న మంత్రి ఈశ్వర్

ధర్మారం:నంది మేడారంలో హెల్ప్ డెస్క్‌లో సేవలు అందిస్తున్న బీఎల్‌వోలు

కాల్వశ్రీరాంపూర్: ఈవీఎం లకు సీల్ వేస్తున్న ఎన్నికల సిబ్బంది

ధర్మారం: చామనపల్లిలో యూత్ మోడల్ పోలింగ్ స్టేషన్‌లో తొలిసారి ఓటు వేసిన యువతులు





ముత్తారం : మండలం మచ్చుపేటలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు



ఓదెల: శానగొండ పోలింగ్ కేంద్రంలో క్యూలో మహిళలు



జూలపల్లి : తేలుకుంటలో ఓటేసిన జడ్పీటీసీ లక్ష్మణ్, బీఆర్ఎస్ శ్రేణులు







ఓదెల: కనగర్తిలో క్యూలైన్‌లో నిలుచున్న ఓటర్లు





సుల్తానాబాద్‌రూరల్ : గర్రెపల్లి క్యూలైన్లలో ఓటర్లు



పెద్దపల్లి: రంగంపల్లి పోలింగ్ కేంద్రం వద్ద బారుల తీరిన ఓటర్లు.



ఫర్టిలైజర్‌సిటీ: పోలింగ్ బూత్ వద్ద క్యూలో ఓటర్లు







ధర్మారం: ఖిలావనపర్తి పోలింగ్ స్టేషన్‌లో సాయంత్రం 5 తర్వాత బారులు తీరిన ఓటర్లు




ఓదెల: గూడెం పోలింగ్ కేంద్రం వద్ద అంగన్‌వాడీల పోషక పదార్థాల ప్రదర్శన



సుల్తానాబాద్ : మొదటి సారి ఓటు హక్కును వినియోగించుకున్న విద్యార్థిని బైరగోని అనన్య



సుల్తానాబాద్ : ఓటేయడానికి బారులు తీరిన ఓటర్లు